వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనది

కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ

విశాలాంధ్ర- కడప: సమాజంలో వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనదని అంకితభావంతో వైద్య విద్య నేర్చుకొని సేవా భావంతో వైద్య సేవలు అందించాలని అప్పుడే ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందని కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ సురేఖ అన్నారు. నూతన వైద్య విద్యార్థులకు వైట్ కోట్‌లను ధరింపజేశారు. నూతన వైద్య విద్యార్థుల చేత వైట్ కోట్ లను ధరింప చేసిన తర్వాత వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఏ .సురేఖ మాట్లాడుతూ వైద్యవృత్తి పట్ల అంకితభావంతో ఉండి నిత్యం వైద్య విద్యార్థిగా భావిస్తూ వైద్య విద్యలో నైపుణ్యాన్ని -4లో

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 27, అక్టోబరు 2024 8 పేజీలు

వివోఏల చేతివాటం...!

- రుణాల మంజూరుకు అక్రమ వసూళ్లు
- నీరుగారుతున్న స్వయం సహాయక సంఘాల ఉద్దేశం

విశాలాంధ్ర-రాయచోటి: గ్రామీణ ప్రాంతాల్లో ఉండే స్వయం సహాయక సంఘాల మహిళల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని వివోఏ లు రెచ్చిపోతున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు విషయంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మంజూరైన రుణానికి అనుగుణంగా ఆయా స్వయం సహాయక సంఘాల మహిళల నుంచి కమిషన్లు గుంజుతున్నారు. అధికారులకు తెలిసిన చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించడమే లక్ష్యంగా కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల ఉద్దేశం నీరుగారిపోతుంది. వివోఏల, అతి జోక్యానికి తోడు రాజకీయ మకిలి అంటుకోవడంతో ఇవి కూడా దారి తప్పుతున్నాయి. ముఖ్యంగా బ్యాంకు రుణాల విషయంలో వివోఏల పెత్తనం మితిమీరిపోవడంతో అర్హులైన వారికి రుణాల అందకుండా పోతున్నాయి. పేదరిక నిర్మూలనతో పాటు మహిళల ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో దాదాపు రెండు దశాబ్దాల క్రితం స్వయం సహాయక సంఘాలకు అప్పటి టిడిపి ప్రభుత్వం అంకురార్పణ చేసింది. ఆ సంఘాలకు రుణాలు ఇప్పించే బృహత్తర బాధ్యతను ప్రభుత్వం డిఆర్డిఏకు అప్పగించింది. తొలుత పదివేల నుంచి 40 వేల రూపాయల వరకు రుణాలు ఇవ్వగా రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల మేరకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా 20 లక్షల రూపాయల వరకు సంఘాలకు రుణం మంజూరు అవుతుంది మహిళా సంఘాలు క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించడంలో విజయం సాధించడంతో రుణాల లభ్యత సంఘాలకు విపరీతంగా పెరిగింది.

అవగాహన లేకపోవడంతో: గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఘాల్లో ఉండే మహిళలు ఎక్కువ శాతం మంది నిరక్షరాస్యులు లేక ఆర్థిక లావాదేవీలపై అవగాహన లేనివారు కావడంతో వారికి సహాయకారిగా ఉండడానికి ప్రభుత్వం కొన్ని సంఘాలను క్లబ్ చేసి వాటికి ఒక విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌ను నియమించింది. రుణాల మంజూరు పర్యవేక్షణ బాధ్యతలను వారికి అప్పగించింది. వారికి 3900 రూపాయల గౌరవ వేతనాన్ని కూడా ప్రభుత్వం అందిస్తుంది. దీంతో పాటు ఒక్కో విఓఏ సంఘం నుంచి 2000 రూపాయలు గ్రూపు నుంచి లభిస్తుంది. ఆర్థిక లావాదేవుల సవ్యంగా ఉంటే అదనంగా మరికొంత జీతం వారు పొందేలా కూడా ఆదేశించింది.

నియామకాలే వరంగా: ఆరంభంలో సవ్యంగానే పనిచేసిన వివోఏలు రాను రాను అడ్డదారులు తొక్కారు. సంఘాల సభ్యులకు అవగాహన లేని ఆసరాగా తీసుకొని వారిపై పెత్తనానికి అలవాటుపడ్డారు. వీరిపై రాజకీయ ప్రభావం కూడా పడడంతో అధికార పార్టీ కనుసన్నల్లో పనిచేస్తూ వారు చెప్పిన వారికి రుణాలు పథకాలు అందిస్తూ అర్హులైన చాలామందికి మొండి చేసి చూపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంఘాల పరపతిని బట్టి బ్యాంకులో ఐదు లక్షల నుంచి 20 లక్షల రూపాయలు వరకు రుణాలు మంజూరు చేస్తుంటాయి. వీటి మంజూరులో వివోఏలదే కీలక పాత్ర దీంతో -3లో

ప్రభుత్వం మారినా... అధికారుల తీరు మారలే..!

స్వామి భక్తి పోలేదంటూ విమర్శలు

విశాలాంధ్ర -సుండుపల్లె: గత ఐదేళ్లు అధికారులు స్వామి భక్తి ప్రదర్శించారు. వైకాపా నాయకులు చెప్పిందే వేదంగా పనిచేశారు .రైతు భరోసా కేంద్రాలు,సచివాలయాలు,పాల డైరీలు వైసీపీ నాయకులకు అడ్డాగా మారాయి గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో కూర్చొని వైసీపీ నాయకులు నడిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు పూర్తి అయిన ఇప్పటివరకు మండలంలోని పొలిమేరపల్లి పంచాయతీ నగిరి గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రానికి,పాల ఉత్పత్తి కేంద్రాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలు, పేర్లు దర్శనమిస్తున్నాయి. గతంలో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలకు కూటమి ప్రభుత్వంలో పేర్లు మార్చి ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలపై పేర్లు మాత్రం మారడం లేదు ప్రభుత్వ అధికారులకు జగన్ పై స్వామి భక్తి ప్రదర్శిస్తున్నారని కూటమి నాయకులు మండిపడుతున్నారు. నిత్యం పలు రకాల అవసరాలకు అధికారులు వచ్చే కార్యాలయాల పై పేరు, బొమ్మలు,మార్చకపోవడం హాస్యస్పదంగా ఉందని కూటమి నాయకులు చెబుతున్నారు.

పులివెందులలో టీడీపీ జెండా ఎగురవేయాలి

విశాలాంధ్ర- పులివెందుల : పులివెందుల టిడిపి కార్యాలయంలో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి ప్రారంభించారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమం ప్రతి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందన్నారు. వైఎస్ఆర్సిపి కంచుకోటైన వైఎస్ఆర్ కుటుంబ సభ్యులను పులివెందుల ప్రాంత ప్రజలు ఎన్నుకుంటూ వస్తున్నారన్నారు. 2024 ఎలక్షన్లలో తెలుగుదేశం కార్యకర్తలు -3లో

టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన సభ్యత్వాన్ని రెన్యూవల్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.100తో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5లక్షల ప్రమాధ భీమా వర్తిస్తుందని అన్నారు. కార్యకర్తల కుటుంబాలకు వారి పిల్లల చదువుకు ఆర్థిక సాయం తదితర విశయాలపై పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పార్టీ సభ్యత్వాలు నియోజకవర్గంలో పెద్దఎత్తున జరగాలని నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటే ప్రతి కార్యకర్తకు ధైర్యం, భరోసా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర- రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లయన్ రాజా రెడ్డి గారి అల్లుడు భరత్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు సందర్భముగా లయన్ రాజా రెడ్డి గారి ఆర్థిక సహ యంతో ప్రేమాలయం ఆశ్రమంలో అల్పాహార కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత లయన్ రాజా రెడ్డి మాట్లాడుతూ నా అల్లుడు భరత్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు సందర్భముగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ప్రేమాలయం ఆశ్రమంలో అల్పాహార కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవ కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లయన్ పవన్ కుమార్ నాయుడు పాల్గొన్నారు.

వినియోగదారులపై విద్యుత్ భారం తగదు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో వివిధ రూపాలలో మోపిన విద్యుత్తు, ఇతర భారాలను తగ్గిస్తామని, చార్జీలు పెంచబోమని 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మూడు నెలలకే సర్దుబాటు చార్జీలను 15 నెలల లోపల సేకరించాలని రూ.6073 కోట్ల విద్యుత్ భారాన్ని పెంచాలని నిర్ణయించడాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి తీవ్రంగా ఖండించారు. శనివారం కలసపాడు నుండి ఒక ప్రెస్ నోట్ విడుదల చేసారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలతో మరోపక్క ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇలా విద్యుత్ భారాలు మోపడం అమానుషమని ఆమె తెలిపారు. కాబట్టి, ఇప్పటికైనా సమస్యను పరిశీలించి ప్రజల ప్రయోజనాల కోసం ఇంధనం మరియు విద్యుత్ కొనుగోలు ధర సర్దుబాటు ఛార్జీలు వినియోగదారుల నుండి వసూలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

సభ్యత్వం నమోదు వేగవంతం చేయాలి :టిడిపి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం/ మైదుకూరు: రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు తెలుగుదేశం పార్టీ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి గ్రామాలలో పంచాయతీల వారీగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టాలని ప్రతి కార్యకర్త నాయకులు సమిష్టి కృషిగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని వారు తెలిపారు. అందులో భాగంగానే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యాల యంలో ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, వెల్లటూరి సాంబశివారెడ్డి, పూజా, శివ యాదవ్, సుధాకర్ యాదవ్, నాగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మెప్మా స్టాల్స్ ప్రారంభం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో శనివారం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటైన స్టాల్స్‌ను పురపాలిక కమిషనర్ శేషఫాణి ప్రారంభించారు. ఇక్కడి స్టాల్స్‌లో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులను విక్రయించారు. ప్రతి నెలా ఇక్కడ 30 నుండి 40 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా టీఎంసీ నాగేంద్ర తెలిపారు. కార్యక్రమంలో మెప్మా సీఓలతో పాటు పొదుపు సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం భవిష్యత్తుకు భరోసా

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు, నాయకులకు భవిష్యత్తు ఉంటుందని తెలుగు దేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ భరోసా ఇచ్చారు. రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం రాఘవరాజుపురం గ్రామపంచాయితీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పండుగ వాతావరణంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో చేపట్టేందుకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామన్నారు. కష్ట నష్టాలలో ఎల్లప్పుడూ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉండే తెలుగుదేశంపార్టీలో కుటుంబ సభ్యులుగా సభ్యత్వం తీసుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేవలం 100 రూపాయలు సభ్యత్వంతో కార్యకర్తలకు, నాయకులకు 5 లక్షల రూపాయలు వరకు ప్రమాద భీమా మరియు వారి కుటుంబ సభ్యులకు విద్య వైద్యం ఉపాధి కోసం సాయం అందిస్తామన్నారు. లక్ష రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకున్న వారికి శాశ్వత సభ్యత్వం కల్పిస్తామన్నారు. దురదృష్టవశాత్తు చనిపోయిన వారికి అంత్యక్రియల కోసం 10 వేల రూపాయలు ఇవ్వడం జరుగు తుందన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు సాయి వికాస్ రెడ్డి, పోతురాజు నవీన్,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,నర్జాల హేమరాజ్, నరసింహప్రసాద్, కమతం నాగరాజ, పొన్నాటి వాసుదేవరెడ్డి, సింగమాల మల్లి ఖార్జున రెడ్డి, మహేందర్ రెడ్డి, పివిస్ వేణు, సంగ రాజు రవికుమార్ రాజు, వెంకటేశ్వరరాజు, యామల సిద్దేశ్వర, కట్టా, గుండయ్య నాయుడు, బత్తల ఈశ్వర య్య, తిరుపతి శేఖర్, లారీ సుబ్బరాయుడు, కొమ్మ శివ, తెనేపల్లి చిన్న, పందేటి వెంకటరామరాజు, అకేపాటి సుకుమార్ రెడ్డి,కొని చంద్రయ్య, పోతు రాజు సుమన్, మారెళ్ళ రామకృష్ణ, తదితరులు సభ్య త్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

టపాసుల దుకాణాలకు స్థలం పరిశీలన

విశాలాంధ్ర -సుండుపల్లె: దీపావళి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో టపాసుల షాపులు ఏర్పాటు చేసుకునేందుకు మండల తాసిల్దార్ దైవాధీ నంతో పాటు అగ్నిమాపక అధికారి వెంకట్రామి రెడ్డి, మండల ఎస్సై ముత్యాల శ్రీనివాసులు, శనివారం మండల కేంద్రంలోని వారపు సంత ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ ఆవరణాన్ని పరిశీలించారు వారు మాట్లాడుతూ జన నివాసానికి దూరంగా ఉండేటట్లు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అనువైన ప్రాంతాన్ని పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు. గతంలో ఏడు షాపులకు లైసెన్సులు ఉన్నాయని ఈ ఏడాది 9 షాపులకు లైసెన్సులు పొందినట్లు తెలిపారు ఈ సందర్భంగా షాపుల యజమానులు బస్టాండ్ కు దగ్గరగా ఉంటే బాగుంటుందని అభిప్రాయ పడ్డారు అలాగే రాయవరం పింఛ,ప్రాంతాలలో షాపులు ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. అన్ని షాపులు ఒకే ప్రాంతంలో ఉండడం వల్ల అధికారుల పర్యవేక్షణ ఉంటుందని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని షాపుల యజమానులకు హెచ్చరించారు.

పెండింగ్‌లో ఉన్న విద్యావసతి, దీవెనలను విడుదల చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : శనివారం కడప నగరంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో ప్రాంతీయ ఆర్జేడిలు మరియు డిగ్రీ కళాశాలల, ప్రిన్సిపల్స్, విద్యార్థి సంఘాలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా గత ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన జగనన్న వసతి దీవెన పెండింగ్ లో ఉన్నటువంటి 75 శాతాన్ని వెంటనే విడుదల చేయా లని, జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని, కోరారు, అదేవిధంగా ప్రభుత్వం తీసుకున్న ఎంటీఎఫ్, ఆర్టీఎఫ్ విధానాన్ని విద్యార్థి సంఘాలు అంతా ఆమోదించాయి అదేవిధంగా ఇందులో ప్రధానంగా 75% హాజరు తప్పనిసరి, అయితే ఫేస్ బయోమెట్రిక్ విధానాన్ని తప్పుపట్టారు, ఆర్జెడిలకు తెలుపుతూ డిగ్రీ విద్యా విధానాన్ని సకాలంలో విద్యాసంవత్సరాన్ని ప్రారంభిం చాలని అలా చేయకపోవడం వల్ల డిగ్రీ ప్రమాణాలు అడ్మిషన్లు పడిపోతున్నాయని డిగ్రీ 5,6, సెమిస్టర్ లో ఇంటర్షిప్ విధానాన్ని వ్యతిరేకించారు.డి మార్ట్, రిలయన్స్ మార్ట్, హోటల్స్ లో, వెట్టిచాకిరి చేపిస్తూ, దాని పేరు ఇంటర్షిప్ అని, చదువుతున్న డిగ్రీ మరియు, చేస్తున్నా పనికి సంబంధం లేకుండా ఉన్నది కబ్బటి ఇంటర్నెషిప్ గురించి పునరాలోచించాలి అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి డిగ్రీ కళాశాలలో విద్యార్థులు లేక డిగ్రీ కోర్సులు ఎత్తివేస్తున్నారని, వాటి గురించి పునరా ఆలోచన చేసి విద్యా సంవత్సరాన్ని సమయ కాలంలో అమలు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అటాచ్ హాస్టల్స్ తప్పని సరిగా ఏర్పరచాలని, డిగ్రీ కళాశాలలను మధ్యాహ్నం వరకు ప్రధానంగా నడి పిస్తే పూర్తిస్థాయిలో విద్యార్థుల హాజరై మధ్యాహ్నం తల్లిదండ్రులకు సహాయకులుగా తమ యొక్క పనులు నిర్వర్తించుకొని డిగ్రీను పూర్తి చేసుకోగలరని తెలి పారు. అలా చేయకపోవడం వల్ల మధ్యలోనే డిగ్రీని అర్ధాంతరంగా ఆపివేస్తున్నారని తెలిపారు. పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు ఉపశమనం కల్పించాలని, యాజమా న్యాల నుండి విద్యార్థులకు ఆర్థిక ఒత్తులు రోజుకు పెరుగుతున్నాయని విద్యాశాఖ మంత్రి కమిషనర్ గారు, వీలైనంత త్వరగా బకాయిలు పంపాలని కోరారు.డిగ్రీ ఎడ్యుకేషన్ కాపాడాలని జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు రియంబర్స్మెంట్ అందించడం ద్వారా ఉన్నత విద్యలో విద్యార్థులు చదువుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుమలేశు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు , అధ్యక్షులు కే శివశంకర్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్, రవి, పీడీఎస్యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు ఎఐఎస్బి జిల్లా కన్వీనర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కోదండరాముడి సన్నిధిలో 11వ బెటాలియన్ కమాండెంట్

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రాముడిని 11వ బెటాలియన్ కమాండెంట్ నాగేశ్వరప్ప సతీ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ఒంటిమిట్ట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు దగ్గరుండి వారికి దర్శనం చేయించారు.

పశు గణన పథకం రూపకల్పన

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని గ్రామాల వారిగా పశువుల వైద్యాధికారులు ఇంటి దగ్గరకే వచ్చి విషయం తెలుసుకొని సేకరణ దారులకు మీ పశువుల సమగ్ర సమాచారం అందుకొని మీ పశువుల యొక్క ఆరోగ్యాలపై వైద్యాధికారులు తెలుసుకొని తగు వైద్య సేవలు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పశు గణన కార్యక్రమాన్ని చేపట్టిందని అందులో భాగంగానే, 21వ అఖిల భారత పశుగణన ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశ పెట్టడం జరిగిందని అందులో భాగంగానే 25వ తేదీ నుండి 28 వరకు, ఈ కార్యక్రమాన్ని నిర్ణయించడం జరుగుతుందని మీ ఇంటి వద్దకే వచ్చి పశువుల ఆరోగ్య విషయాలను తెలుసుకుంటారు. పశు సంవర్ధకశాఖ శాఖ రాష్ట్ర ఆదేశాలతో అన్ని గ్రామాలలో మూగ జీవులకు వైద్య సేవలను అందించడం జరుగు తుందన్నారు. వైద్యాధి కారులు ఏడి వెంకట సుబ్బయ్య, వైద్యాధికారులు నిత్యానంద వారి సిబ్బంది కలిసి పోస్టర్ విడుదల చేశారు.

నిరంతరాయంగా అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: టీడీపీ నాయకులు, కృష్ణాలయం కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. స్వీటు, కేసరి, వైట్ రైస్, ఆకుకూర పప్పు, పెరుగన్నము, చట్నీ, అరటిపండ్లు దాదాపు 1000మందికి రుచికరమైన భోజనాన్ని అందజేశారు. ప్రతి శనివారం తన కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర రాజు, శీతంపల్లె రమణ, చల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి రాక

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈనెల 27వ తేదీ ఆదివారం, అన్నమయ్య జిల్లా, రాయచోటికి రానున్నారు. ఆదివారం ఉదయం 11:30 గంటలకు హైదరాబాద్ నుంచి ఫ్లైట్‌లో బయలుదేరి మధ్యాహ్నం 12:40 గంటలకు కడపకు చేరుకుంటారు. అనంతరం మంత్రి కడప పట్టణంలోని ఉమేష్ చంద్ర కళ్యాణమండపం నందు కడప ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే మధ్యాహ్నం 2:30 గంటలకు రాయచోటి పట్టణం టి.సుండుపల్లి రోడ్డు నందు ఉన్న అఫ్జల్ ఫంక్షన్ హాల్ నందు తమ అభిమాని వివాహ వేడుకలకు హాజరవుతారు. సాయంత్రం 3:00 గంటలకు రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ నందు ఎనిమిది నూతన బస్సులను ప్రారంభించడం జరుగుతుంది. సాయంత్రం 3:30 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేతాజీ స్కూల్, రాయచోటి నందు 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా, అండర్ 17 బాల, బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. సాయంత్రం 5:00 గంటలకు లక్కిరెడ్డిపల్లి మండలం, చౌటపల్లి గ్రామంలో గురు స్వామి వెంకటేశ్వర అంగ ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. సాయంత్రం 6:00 గంటలకు సంబేపల్లి మండలం, రౌతుకుంట గ్రామంలో జరిగే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటారు.

..టీడీపీ జెండా ఎగురవేయాలి

(మొదటి పేజీ తరువాయి) ఎంతో కష్టపడి వైయస్ జగన్మోహన్ రెడ్డికి 30 వేల మెజార్టీ తగ్గించినారన్నారు. అయితే ఇది విజయం కాదని ఒక ఓటుతో గెలిచిన ఎమ్మెల్యే అంటారని కానీ మనం అందు కు తగ్గట్టుగా రాబోయే ఎలక్షన్లలో పులివెందులలో ఎమ్మెల్యేగా గెలిచి తీరాలన్నారు. చంద్రబాబు నాయుడుకు ఇది ఒక గిఫ్ట్ గా ఇవ్వాల న్నారు. ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎలక్షన్లలో ప్రతి కార్యకర్త నాయకులు కష్టపడి 50% సభ్యత నమోదు కార్యక్రమాలు చేయ గలిగితే విజయం మనదేనన్నారు. బీటెక్ రవి మాట్లాడుతూ ఈ నాలుగు మాసాలల్లో కార్యకర్తలు నాయకులు నిరుత్సాహంగా ఉన్నా రని వీరందరికీ ఒకటే మాట ఇస్తున్నాను అన్నారు. అలాగే సభ్యత నమోదు కార్యక్రమంలో టిడిపి నాయకు లు మాట్లాడుతూ కొంతమంది పులివెందులలో నాయకత్వం కోసం ఉబలాటపడు తున్నారని ఏదో చేయాలని ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఏక నాయకత్వం కోసం కొంతమంది ప్రయత్నిస్తుం టేనవ్వొస్తుం దన్నారు.ఇది పులివెందుల తెలుగుదేశం కార్యకర్తలు సహించబోర న్నారు. పులివెందుల ఏక నాయకత్వం ఏకైక నాయ కుడు ఒక బీటెక్ రవినే అని తెలుసుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలనివీరందరికీ బీటెక్ రవి తోడుగా ఉంటారన్నారు. పులివెందులలో గతంలో వైసిపి వాళ్ళు ఎన్నో అక్రమాలు దౌర్జన్యాలు చేశారని టిడిపి కార్యకర్తలను హింసించారన్నారు. కానీ మనం చేసే కలవల్ల వైసిపి వాళ్ళకి మేలు చేసే విధంగా ఇప్పుడు పరిస్థితులు ఉన్నాయన్నారు. అధినాయకులు ఇది గ్రహించుకొని మారాలన్నారు. పరిశీలకులు మాట్లాడుతూ అధిష్టానానికి పులివెందుల అభివృద్ధిపై నివేదిక ఇస్తానన్నారు. బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల ప్రతి టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లోనే నడవాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కొంతమంది తెలుగుదేశం నాయకులు ఎవరో ఏక నాయకత్వం కోసం అతనిపై ధ్వజమెత్తారు. ఇదంతా చూస్తుంటే పులివెందుల టిడిపిలో ఏదో ఒక మూలాన నాయకత్వపోటీ స్పష్టం గా కనిపిస్తున్నట్లు అనిపిస్తుందని తెలుగు తమ్ముళ్లు గుసగుసలాడు తున్నారు. ఈకార్యక్రమంలో అజ్జుగుట్ట రఘునాథ్ రెడ్డి, దేవి రెడ్డి సంజీవరెడ్డి పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మునిరెడ్డి తదితర నాయకులు,పాల్గొన్నారు.

..వీవోఏల చేతివాటం

(మొదటి పేజీ తరువాయి) ఒక్క సంఘము నుంచి 3000 నుం చి 4000 వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గతంలోను పలు ఆ రోపణలు: గతంలో కూడా వివోఏల ఆగడాలపై పలు ఆరోపణలు వచ్చాయి. ఆ ఫిర్యాదు వచ్చినప్పుడు కంటి తుడుపు చర్యలు తప్పితే క్షేత్రస్థాయిలో వేరు. కొంతమంది వివోఏలైతే ఏకంగా తాము పై అధికారులకు ముట్ట చెప్పాలని సాకుతో వసూళ్లకు పాల్పడుతున్నారు.

పారదర్శకత అంటే:గత ప్రభుత్వంలో స్వయం సహాయక సం ఘాల పనితీరు వారి రుణాల మంజూరు విషయంలో అంతా స్వయంగా జరిగేది. ప్రస్తుత ప్రభుత్వంలో చోటామోటా నాయకులు కూడా ఈ సంఘాలపై అజమాయిషీ చేయడం రుణాల దగ్గర నుం చి పథకాల వరకు తమ ఆశీస్సులు ఉంటేనే అన్న చందంగా వ్యవ హరించడంతో మొత్తం వ్యవస్థ గాడి తప్పింది. సంఘాల ఆర్థిక లావాదేవీలతోపాటు ప్రక్రియలోనూ పారదర్శకత ఉంటేనే మహిళ లు మరింత ఆర్థికసాధికారత సాధించి వాటిఉద్దేశం నెరవేరుతుంది.

డెస్క్‌టాప్ యాప్‌ను డిజైన్ చేసిన మిట్స్ విద్యార్థి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ రెండవ సంవత్సరము - కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) చదువుతున్న మహమ్మద్ ఉమర్ ఆటోమేటెడ్ హాజరు కాలిక్యులేటర్ - వెబ్‌సైట్ మరియు డెస్క్‌టాప్ యాప్ ను డిజైన్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కళాశాలలోని విద్యార్థుల హాజరును లెక్కిం చుటకు ఈ వెబ్ సైట్ మరియు డెస్క్‌టాప్ యాప్ ను తయారు చేసినట్టు ఆయన అన్నారు. ముందుగా కళాశాలలో హాజరు నమోదుకు వాడే మిట్స్ జెమ్స్ కు ఈ విద్యార్థి తయారుచేసిన వెబ్సైటు ను అను సంధానము చేసినారని, ఈ ఆటోమేటెడ్ అటెండెన్స్ కాలిక్యులేటర్‌ను హాజరును తనిఖీ చేసే ప్రక్రియను సులభతరం చేస్తుంది అని అన్నారు. కళాశాల వెబ్‌సైట్‌ను మాన్యువల్‌గా లెక్కించడం కష్టమని, ఈ వెబ్సైటు ద్వారా ఈ విద్యార్థి సులభతరం చేసాడని ఆయన అన్నారు. విద్యార్థుల రిజిస్ట్రేషన్ నంబర్ మరియు పాస్‌వర్డ్‌ను నమో దు చేయడం ద్వారా కేవలం 30 సెకన్లలో విద్యార్థుల హాజరు శాతము ను వెబ్సైటు లో చూయి స్తుందని అని ఆయన అన్నా రు. ఈ విద్యార్థి మాట్లాడుతూ లేటెస్ట్ టెక్నాలజీ అయిన పైథన్ డి జాంగో ఫ్రేమ్ వర్క్ ను వాడి ఈ వెబ్ సైట్ తాయారు చేశామని అన్నారు. తమ కలశాలలోని విద్యార్థులు వారి అటెండన్స్ ఎంత అని చూసుకోవడానికి సులువుగా ఈ వెబ్సైటు ను తయారుచేసానని, తల్లి తండ్రులు కూడా ఏ ప్రదేశం లో ఉన్న ఈ వెబ్సైటు ద్వార తమ పిల్లల హాజరు నమోదు ఎంత అని చూసుకోవచ్చని తెలిపారు. ఇది వాడటం చాలా సులభతరం అని అన్నారు. ఈ వెబ్సైటు తయారీకి విభాగాధిపతి డాక్టర్ పద్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ షాయిజ్ అహమ్మెద్ సహాయం చేసారని విద్యార్థి తెలిపారు. మహమ్మద్ ఉమర్ ను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

బిజెపి సభ్యత్వం దేశ ప్రగతికి సోపానం

విశాలాంధ్ర - రాజంపేట: బిజెపి సభ్య త్వంతో దేశ ప్రగతికి సోపానం వేయవచ్చునని ఆ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ వ్యాఖ్యానించారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న బిజెపి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ఎల్లమ్మ ఆలయం వద్ద గల బిజెపి పార్లమెంటు కార్యాలయంలో సాయి లోకేష్ ఆధ్వర్యంలో అట్టహా సంగా ప్రారంభించారు. పార్టీ సభ్యత్వ నమోదు ఇన్చార్జీలు ముందుగా సాయి లోకేష్ కు సభ్యత్వం నమోదు చేశారు. అనంతరం సాయి లోకేష్ మాట్లాడుతూ 2014లో నరేంద్ర మోడీ ప్రధానిగా బిజెపి అధికారం చేపట్టిన పదేళ్లలో భారత జిడిపి నాలుగు ట్రిలియన్ యూఎస్ డాలర్లకు పెరిగిందని అన్నారు. ప్రపంచ ఆర్థిక రంగంలో 11వ స్థానం నుంచి భారత్ నేడు ఐదవ స్థానానికి వృద్ధి చెందిందని తెలిపారు. మోడీ పాలనలో అనేక మౌలిక వసతులు కల్పిస్తూ యువతకు ఉపాధి కల్పనే అధ్యా యంగా ముందుకు సాగి నిరుద్యోగాన్ని తుదముట్టిం చారని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో నడిపిస్తూ దేశాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి బాటలో పరుగులు పెట్టించిన ఏకైక ప్రభుత్వం బిజెపి నే అని వ్యాఖ్యానిం చారు. గత నెల రెండున ప్రారం భమైన సాధారణ సభ్యత్వం నేటికీ పది కోట్లకు చేరి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి అవతరించడం గర్వకారణ మని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా ఎన్నడూ లేని విధంగా ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతు న్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ కేంద్రంలో కార్యకర్త ను నియమించి తద్వారా గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా సభ్యత్వాలు చేయడం జరుగుతుందని వివరించారు. కుల, మత, వర్గాలకు అతీతంగా సామాన్య కార్య కర్తను సైతం ముఖ్యమంత్రి పీఠం ఎక్కించిన ఏకైక పార్టీ బిజెపినే నని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణ యాదవ్, తోట నగేష్, మైనారిటీ నాయకులు షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను గోడలపై చిత్రీకరించాలని వినతి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గం స్థాని క చరిత్రను మైదుకూరు పట్టణ రహదారి గోడలపై చిత్రీకరిం చాలని మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డికి రచయిత, చరిత్ర పరిశోధకులు బొమ్మిశెట్టి రమేష్, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మాజీ సభ్యుడు డాక్టర్ తవ్వా వెంకటయ్య వినతి పత్రాన్ని కమిషనర్ కార్యాలయంలో శనివా రం సమర్పించారు.ఈ సందర్భం గా రచయిత మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ కాల్జ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర, అల్లాడుపల్లె వీర భద్ర స్వామి, సిద్ధయ్య మఠం, లంకమల అభయారణ్య అత్యంత ప్రసిద్ధి చెందిన కలివికోడి , రాయ లసీమ పాలెగాళ్ల వ్యవస్థలో ఏకైక మహిళా పాలెగత్తె వన్నూరమ్మ , శ్రీ నాగ మల్లేశ్వర స్వామి కొండల్లోని బుద్ధిని పాదాలు, నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ మొండి భైరవ కొండయ్యా స్వామి , సీఏల్ బావి, తెల్ల నీళ్ల కుంట, బ్రహ్మసాగర్, కేసి కాలువ, అంబతల్లి, యొద్ద దుగు కనుమ, చింతకుంట చెరువు, జొంగ్లవరం కోట, ముక్కొండ, దువ్వూరు చరిత్ర, వనిపెంట శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గురించి విశేషాలతో కూడిన చిత్ర పటాల రూపం లో చరిత్రను వర్తమాన, భవిష్యత్తు తరాలకు సులభంగా తెల పటానికి అవకా శం ఉందని చెప్పారు. వినతి పత్రాన్ని స్వీక రించిన కమిషనర్ మాట్లాడు తూ దీనిని మున్సిపల్ సమావేశం లో చర్చించి స్థానిక కవులు, రచయితలతో కూడా సంప్రదించి సాధ్యమైనంత వరకు చరిత్రను భావితరాలకు తెలియ జేసే ప్రయత్నం చేస్తామన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణ ప్రజలు ఇళ్లు, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉండగలం అని మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం పట్టణ పర్యటనలో భాగంగా 2వ వార్డులోని భాకరాపేట వైఎస్ నగర్, వైఎంఆర్ కాలనీ, ప్రకాష్ నగర్ నందు పర్యటించారు. పలు ప్రాంతాలలో పిచ్చి మొక్కలను సిబ్బంది ద్వారా తొలగింపచేశారు. సాయి కుటీర్ రోడ్డు, వైఎంఆర్ కాలనీలో వెలగని వీధి దీపాలను వెంటనే మార్చు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశా లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నూర్ బాషా, పాల్గొన్నారు.

వైసిపి నాయకున్ని పరామర్శించిన మనోహర్ రెడ్డి

విశాలాంధ్ర- పులివెందుల : నిన్న రాత్రి నంద్యాలం పల్లి లో ప్రత్యర్థులు రాడ్లతో జరిపిన దాడిలో గాయపడిన వైఎస్సార్సీపీ నాయకులు మహేష్ రెడ్డి శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు పరామర్శించిన మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను వివరాలు అడిగి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వైఎస్ఆర్సిపి నాయకులపై దాడులు ఎక్కువయ్యాయని ఇది మంచి వాతావరణం కాదన్నారు. కూటమి నాయకులు చేతనైతే అభివృద్ధిపై పోరాడాలని అంతేగాని వెన్నుపోటు దాడులుమంచివి కాదన్నారు.ఇదే కొనసాగితే రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి నాయకులనుండి కూటమి నాయకులకు ప్రతిఘటన ఎదురవుతుందన్నారు. పోలీసులు కూడా వెంటనే దాడి జరిపినవారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ , మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు

MUNICIPAL CORPORATION KADAPA

"ap'e-procurement Tender Notice. 5398/ATO/MCK dt: 27.10.2024

S. No.	Description	No. of Works	Ecv. Rs. in lakhs
01	General Funds	09	52.87
	TOTAL: -	09	52.87

09	Bid Document Download Start Date	Bid Document Download End Date	Bid Submission Closing Date & Time
07	26.10.2024 @ 3.00 PM	08.11.2024 @ 03.00 PM	08.11.2024 @ 03.30 PM
02	26.10.2024 @ 3.00 PM	11.11.2024 @ 03.00 PM	11.11.2024 @ 03.30 PM

Further details can be seen at 'e' Procurement market place in www.apeprocurement.gov.in officer inviting bid, Commissioner, Municipal Corporation of Kadapa, A.P

Commissioner, Kadapa Municipal Corporation, YSR District.

దళితులకు ఇంటి స్థలాలు కేటాయించాలి: సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గం చిట్వేల్ మండలం కంపసముద్రం గ్రామపంచాయితీ పరిధిలోని బాలాజీ నగర్ పక్కనే ఉన్న భూమిని దళితులకు కేటాయించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్, గ్రామస్తులు కలిసి శనివారం చిట్వేల్ మండలం ఇంఛార్జి తహశీల్దార్ పయ్యావుల మోహన్ కృష్ణ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపసముద్రం గ్రామపంచాయితీ పరిధిలోని బాలాజీ నగర్ దళితవాడ పక్కనే 393-ఎ లో 2 ఎకరాల 21 సెంట్లు భూమిని దళితులకు ఇంటి స్థలాలకు, స్కూల్ కు,గుడికి,కమ్యూనిటి హాల్ కు,మౌళిక వసతుల కొరకు కేటాయించాలని ఇంఛార్జి తహశీల్దార్ దృష్టికి తెచ్చారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల దాటిన ఇంతవరకు బాలాజీ దళితవాడకు ఇంత వరకు శ్మశానం లేదన్నారు. అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ప్రయోజనం లేకపోయిందన్నారు. దళితుల సమస్యలంటే అధికారులు చిన్న చూపు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాలాజీ నగర్ దళితలకు ఇంటి స్థలాలు, శ్మశానానికి స్థలం కేటాయించి ఆదుకోవాలని కోరారు.దేవి, నారాయణ, వెంకటసుబ్బమ్మ, నాగమణెమ్మ, గ్రామస్తులు తదితరులు ఇంఛార్జి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

వేడుకగా టిడిపి సభ్యత నమోద కార్యక్రమం

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలో టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు ఆధ్వర్యంలో శనివారం బైపాస్ రోడ్డులో ఉన్న టువంటి టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. తెలుగు దేశం పార్టీ పిలుపు మేరకు రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు తమ కార్యాల యం నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మండల జనరల్ సెక్రెటరీ చెప్పలి చెన్నకేశవ,మారాతు సుబ్బనరసయ్య, మైనార్టీ నాయకులు కరీం, మేడా ముని, ప్రసాద్, పసుపులేటి పెంచలయ్య, కొమ్మి సాంబశివయ్య,మలిసెట్టి సుబ్బరాయుడు,రసూల్, దుర్గ, కత్తి నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.గన్నే సుబ్బనరసయ్య నాయుడు మాట్లాడుతూ రాజంపేటలో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో కార్య కర్తలు , పదాధికారులు, నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా త్వరగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

...ఎంతో పవిత్రమైనది

(మొదటి పేజీ తరువాయి) సాధించా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ, ఇతర అధికారులు నూతన వైద్య విద్యార్థులకు వైట్ కోట్ లను ధరింప చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపడెంట్ డాక్టర్ రమాదేవి, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, వైద్య అధ్యాపకులు, నూతన వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణపై మొక్కలు నాటడం బాధ్యతగా స్వీకరించాలని స్పిరిట్ కాలేజ్ కరస్పాండెంట్ శ్రీకాంత్ కుమార్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం మరియు జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో కడప స్థానిక స్పిరిట్స్ కాలేజ్ నందు నిర్వహించిన అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా ఉపన్యాస పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు మొక్కలు పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన స్ప్రెడ్ స్మైల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు శైలాబాను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ అమ్మ పైన ఎంతైతే ప్రేమ చూపిస్తారో అంతటి ప్రేమని ఒక మొక్క నాటి దానిపై చూపించి పెంచితే పర్యావరణం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్పిరిట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ రియాజుద్దీన్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప కార్యక్రమం మా కళాశాలలో నిర్వహిం చడం ఆ కార్యక్రమంలో నేను భాగస్వామ్యం పొంది మా అమ్మ పేరు మీద ఒక మొక్క నాటడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాప కులు ఎన్ఎస్ఎస్ వాలం టీర్ అశోక్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమం ఎంతో ఉన్నతమైందని ప్రతి ఒక్కరూ వాళ్ళ అమ్మ పేరు పైన కనీసం ఒక్క ముక్క నాటిన పర్యావరణం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పిరిట్స్ కళాశాల సిబ్బంది, జ్యోతి, వెంకట రమణ, సుబ్బారెడ్డి, రవికుమార్, ప్రసాద్, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడు చుట్టూ రాజంపేట రాజకీయాలు

విశాలాంధ్ర-రాజంపేట : గత కొంతకాలంగా రాజంపేట తెలుగుదేశం పార్టీలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత సంభావు రమణ, పార్టీ రూరల్ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, మాజీ అత్తిరాల దేవస్థానం అధ్యక్షులు బండారు బాలయ్య, క్లస్టర్ ఇంచార్జి మిరియం జ్యోతి తో పాటు పలువురు టిడిపి నేతలు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను కలిసి చర్చించడం జరిగిందని వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు గత రెండు రోజులుగా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులను కలిసి రాజంపేట నియోజకవర్గ స్థితిగతులపై చర్చించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా సుగవాసి బాలసుబ్రమణ్యం కొనసాగుతారని అల్లా శ్రీనివాస్ యాదవ్ అన్నట్లు వారు వివరించారు. పాత్రికేయుల సమావేశంలో విస్పష్టంగా ఈ విషయం ధ్రువీకరించినట్లు వారు పేర్కొన్నారు. ఇన్చార్జిని మార్చే ఉద్దేశం లేదని, నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పెద్ద ఎత్తున సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టి విజయవంతం చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి నాయకులు ఉద్దండం సుధాకర్, చల్ల సుధాకర్, నాగినేని నాగేశ్వర్ నాయుడు, తలిశెట్టి రమేష్, రాజశేఖర్, సిద్ధవటం రాంప్రసాద్, పార్లమెంట్ కార్యదర్శి సునీత, జనసేన నాయకులు రామా శ్రీనివాస్, అబ్బిగారి గోపాల్, దాశరధి ప్రసాద్, సాయి, కంటి శివ తదితరులు సుమారు 20 మంది టిడిపి నేతలు పాల్గొని గత రెండు రోజులుగా మంగళగిరి టిడిపి కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ చుట్టూ తిరుగుతున్నారు.

ఎస్బీఐలో మెగాలోన్ మేళ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శని, ఆదివారాల్లో నిర్వహించే ఎస్‌బీఐ హోమ్ లోన్ ఉత్సవ్, లోన్‌మేళాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు కర్నూలు డీజీఎం దినేష్ గులాటి, కడప రీజినల్ మేనేజర్ శ్రీవాణి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. కడప నగరంలోని నేక్‌నామ్‌ఖాన్ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ఎస్‌బీఐ హోమ్ లోన్ ఉత్సవ్, లోన్‌మేళాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈమేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వ్యక్తిగత ఋణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు, ఇతర ఉద్యోగులకు వ్యక్తిగత లోన్ ఇవ్వనున్నట్లు వివరించారు. అలాగే వాహన, గృహ రుణాలు, ఇంటి నిర్మాణానికి, స్థలం లేదా ఇల్లు కొనేందుకు సైతం ఋణ మంజూరు జరుగుతుందన్నారు. అదేవిధంగా పెన్షనర్లకు పెన్షన్ రుణాలు, విదేశాలలో చదువుకోవాలనుకునే వారికి విద్యారుణాలు ఇస్తారన్నారు. స్వదేశంలో గుర్తింపు పొందిన కాలేజీలలో చదువుకొనేవారికి కూడా ఎటువంటి సెక్యూరిటీ లేదా గ్యారంటీ లేకుండా రూ. 1.5 కోట్ల వరకు విద్యా ఋణము మంజూరు చేస్తారన్నారు. మహిళలకు వడ్డీలో 0.5 శాతం రాయితీ తమ బ్యాంకు ప్రత్యేకత అన్నారు. అంతేకాకుండా పీఎం ముద్రా లోన్లు 10 లక్షల వరకు, పీఎం విశ్వకర్మ లోన్లు, పీఎం స్వానిధి, పారిశ్రామిక లోన్లు, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక లోన్లు, వ్యవసాయ రుణాలు సైతం అందించనున్నట్లు తెలిపారు. ఈ మేళాలో కాయిన్ మేళా కూడా ఏర్పాటు చేస్తున్నామని, అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఉన్నతాధికారులు, అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పించా కూడి ఎడమ కాలువలకు నీరు విడుదల

విశాలాంధ్ర-సుండుపల్లె: యర్రప్పరెడ్డి ఆదినారాయణ రెడ్డి పింఛ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు శనివారం నీరు విడుదల చేసినట్లు ఎస్సీ శ్రీనివాసులు తెలిపారు. నివార్ తుఫాను కారణంగా సుమారు మూడు సంవత్సరాల క్రితం ప్రాజెక్టు రింగ్‌బండ్ మట్టికట్ట తెగిపోయింది.మట్టి కట్ట కొట్టుకుపోయిన తర్వాత ప్రాజెక్టులో నీరు నిలువలేదు.గత రెండు సంవత్సరాల నుండి ప్రాజెక్టు పనులు ప్రారంభించి దాదాపుగా ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. కుడి కాలువ నూతనంగా సుమారు 200 మీటర్లు నిర్మించారు. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షానికి పైప్ ప్రాంతాల నుండి ప్రాజెక్టులోకి వర్షపు నీరు చేరుతోంది. నీరు వృధాగా పోకుండా శనివారం కుడి ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. సుమారు మూడు సంవత్సరాలు తర్వాత కుడికాలు ఒక నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టును రైతులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చంగల్ రాయుడు, నాగేంద్ర నాయక్ పాల్గొన్నారు.

లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రతిభ చాటిన గురుకుల విద్యార్థిని

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని జి. ప్రమీల లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రతిభ చాటి జోనల్ స్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపల్ హైమావతి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ కడప నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల 25వ తేదీన నిర్వహించిన లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్లో కడప అన్నమయ్య జిల్లాల నుండి గురుకుల విద్యార్థులు 169 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని అన్నారు. అందులో 16 మందిని ఎంపిక చేశారని అన్నారు. తమ పాఠశాల విద్యార్థి ప్రమీల ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి నుండి కర్నూలు జిల్లాలో జరగబోవు జోనల్ లెవెల్ ఎగ్జిబిషన్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థినిని ఎంఈఓ 2 అనంత కృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

గుడిలో చాకుతో హల్చల్ చేసిన రాజస్థాన్ వ్యక్తి

విశాలాంధ్ర-నందలూరు: నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీలో ఉన్న ముత్యాలమ్మ గుడిలో రాజస్థాన్ కి చెందిన ఒక వ్యక్తి శనివారం చాకుతో హల్చల్ పోలీసులు ఒక కేసులో రాజంపేట మండలం హస్తవరం రైల్వే స్టేషన్ నుండి నందలూరుకు తీసుకొచ్చారు వారి నుండి తప్పించుకొని ముత్తుమారమ్మ గర్భ గుడిలోకెళ్లి చాకుతో బెదిరించాడు. నందలూరు పోలీసులు చాకచక్యంతో అతన్ని అదుపులోకి తీసుకొని రైల్వే పోలీసులకు అప్పగించారు.

నీటి సమస్య పరిష్కారానికి బోరు ఏర్పాటు

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక హౌసింగ్ కార్యాలయం వద్ద నీటి సౌకర్యం కోసం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి బోర్ వేయించారు. శనివారం ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అధికంగా నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్రామంలో బోరు వేసి మోటారు బిగించి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో అవసరమైన గ్రామాలలో బోర్లు వేయించడం జరుగుతుందన్నారు.నీటి సమస్య ఉన్న ప్రాంతంలో బోరు వేసి గ్రామానికి నీటి సరఫరా చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ ఉపాధ్యక్షులు కేడెం లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ లు మహమ్మద్ రియాజ్, శ్రీనువాసులు రాజు,టీడీపీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,గీదర ధర్మారెడ్డి, చన్నయ్య,మారువేణి ఆనంద్ కుమార్,రెడ్డి ప్రసాద్ రెడ్డి,మిట్టే నాయక్,కుమార్ రెడ్డి,రామాంజులు,సాయినాధ్ రెడ్డి,మల్ రెడ్డి,శేఖర్ రెడ్డి,సూరి,రవి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రగ్బీ జిల్లా జట్టు ఎంపికలకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన రగ్బీ జిల్లా జట్టు ఎంపికలకు అనూహ్యస్పందన వచ్చినట్లు ఎంఈఓ 2 అనంత కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హైమావతి మాట్లాడుతూ ఉభయ జిల్లాల నుండి అండర్ 14 అండర్ 17 రగ్బీ క్రీడ ఎంపికల లో బాల, బాలికలు సుమారు 120 మంది క్రీడాకారులు (బాల, బాలికలు) పాల్గొన్నారని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టుకు అండర్ 14 బాలుర 12 మంది, అండర్ 14 బాలికలు 12 మంది, అండర్ 17 బాలురు 12 మంది, అండర్ 17 బాలికలు 12 మంది మొత్తం 48 మంది కు ఎంపిక కావడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు శ్రీనివాసులు, రగ్బీ ఆర్గనైజర్ పోలంకి గణేష్ బాబు , కడప జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. ప్రవీణ్ కిరణ్, ఎస్జీఎఫ్ సెక్రెటరీ బి. అరుణ కుమారి, ఫిజికల్ డైరెక్టర్ రాయుడు, షాహిన్,సుబ్రహ్మణ్యం, రమేష్, ఓబయ్య, గురుకులం పీడీ నాగమణి పాల్గొన్నారు.

ఆనందంగా దీపావళి జరుపుకోవాలి : డీఎస్పి

విశాలాంధ్ర- అట్లూరు : ఎలాంటి ప్రమాదాలు తావు లేకుండా జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా ఆహ్లాదకరంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్, మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఇతర అధికారులను ఆదేశించారు. శనివారం బద్వేల్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో దీపావళి పండుగను పురస్కరించుకొని బాణసంచా స్టాళ్ళ అనుమతులపై భద్రతా చర్యలు నిబంధనల పాటింపు అంశాలపై డివిజన్ సాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆర్డీవో చంద్రమోహన్ డిఎస్పి రాజేంద్రప్రసాద్ లో మాట్లాడుతూ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచిన విక్రయించిన చర్యలు తీసుకుంటామని టపాసుదారుల యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ,వాణిజ్య పనుల శాఖ అధికారులు, రెవిన్యూ విద్యుత్ శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, టపాసుల యజమానులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న జగన్ :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జగన్ మోహన్ రెడ్డి అహ ర్నిశలు కృషి చేస్తున్నారని వైయస్సార్ జిల్లా పరిధిలో వైఎస్సార్సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైయస్సార్ పార్టీ కోసం పార్టీ అధ్యక్షుడు జగన్ పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గ ఇన్చార్జిల సూచనలను తీసుకుని జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు , సమర్థులైన వ్యక్తులకు పదవులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే, విద్యుత్ చార్జీల విషయంలో పచ్చ పత్రికలు సైలెంట్‌గా ఉండి, జగన్ మోహన్ రెడ్డి మీద దోషారోపణలు చేస్తున్నాయని విమర్శించారు. చంద్రబాబు హయాంలో రూ.6 వేల కోట్ల భారం ప్రజలపై వేసినప్పటికీ, ఇప్పుడు దీనికి జగన్ కారణమని చెప్పడం అన్యాయం అని వ్యాఖ్యానించారు. అలాగే, షర్మిల గురించి మాట్లాడుతూ, ఆమె చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతోందని, ఆ కేసులు పరిష్కారం అయ్యే వరకు షేర్లు బదిలీ జరగవని, ఆమె ప్రయత్నాలు జగన్ మోహన్‌రెడ్డిని దెబ్బతీయడానికి మాత్రమేనని విమర్శిం చారు. కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి,మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రఘురామిరెడ్డి, మేయర్ సురేష్ బాబు, కొరముట్ల శ్రీనివాసులు, గోవిందరెడ్డి,బద్వేల్ ఎమ్మెల్యే సుధా, రాయచోటి మాజీ శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి , ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ సతీష్ రెడ్డి , మాజీ జెడ్పి డిప్యూటీ చైర్మన్ సుబ్బారెడ్డి . ఈ సమావేశంలో ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబాయి హత్య కేసులో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - బద్వేలు : నియోజకవర్గంలో ఈనెల 22వ తేదీ రాత్రి గోపవరం మండలం శ్రీనివాసపురం గ్రామంలో తన చిన్నాన్న అనగా తన అమ్మ చెల్లెలు భర్త ఆయిన తిప్పిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, వయసు 48 సంవత్సరములు అను వ్యక్తిని కత్తెరతో పొడిచి హత్య చేసిన కేసు కు సంబంధించి ముద్దాయి అయిన శ్రీనువాసపురం గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, వయసు 32 సంవత్సరములు అను వ్యక్తిని ఈ దినము అనగా 26 10 24 తేదీ బద్వేలు నెల్లూరు రోడ్డులోని జిల్లా సరిహద్దు వద్ద బద్వేలు రూరల్ సిఐ నాగ భూషణ్ అరెస్టు చేయడమైనది. విచారణలో ముద్దాయి తాను గత పది సంవత్సరముల నుండి తాగుడుకు బానిస అయినట్లు, తనకు పెళ్లి కాకపోవడంతో తన తల్లిదండ్రులు తనకు పెళ్లి చేయడం లేదని వారిని తరచుగా వేధిస్తూ, తన తల్లిని కొట్టిన సందర్భంలోను, తాను తన తల్లిని కొడుతున్నపుడు ఆమె తనకు భయపడి తన చిన్నాయన ఇంటి వద్దకు వెళ్లిన ప్రతిసారి ఆతడు తనను తాగుబోతు అని తిడుతూ, మూడు నెలల క్రితం తనను చంప మీద కొట్టినట్లు అది మనసులో పెట్టుకొని అతనిపై కక్ష కట్టి 22వ తేదీ రాత్రి కత్తెరతో పొడిచి హత్య చేసినట్లు తెలిపినాడు.అతని నుండి హత్యకు ఉపయోగించిన ఆయుధము అయినటువంటి కత్తెరను స్వాధీనం చేసుకొని ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడమైనది. ముద్దాయి అరెస్ట్ లో బద్వేల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-గాలివీడు: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ జవహర్ బాబు పేర్కొన్నారు.శనివారం మండలంలోని గోపనపల్లె గ్రామం బండకాడ పల్లెలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వర్షాకాల నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.గ్రామాల్లో దోమలు విజృం భించకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగం గా పంచాయతీ సిబ్బంది గ్రామం అంతా బ్లీచింగ్ చల్లినట్లు తెలిపారు. అనంతరం మెడికల్ క్యాంపు పెట్టి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి,ఆరోగ్య పాల్గొన్నారు.

వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డా.నీలయ్యకు అభినందనలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నీలయ్య గారు అక్టోబర్ 21 నుంచి 25 తేదీ వరకు ఐదు రోజులపాటు హైదరాబాదు లోని జాతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శిక్షణ సంస్థలో నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో పాల్గొనడం జరిగింది. ఈ శిక్షణను కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సహకారంతో ప్రభుత్వ కళాశాలలో ఎంట్రీనర్షిప్ అభివృద్ధి విభాగాలను ఏర్పాటు చేయటం మరియు అందులో విద్యార్థులకు ఇవ్వవలసిన శిక్షణ మరియు వారిని ఎంట్రీప్యూనర్లుగా తీర్చిదిద్దడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సదుపాయాలు మరియు సబ్సిడీలు, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను మొదలైన వాటిని గూర్చి ప్రత్యేక శిక్షణను ఇవ్వటం జరిగింది. ఇందులో నేర్చుకున్న అంశాల ద్వారా ప్రభుత్వ పురు షుల కళాశాలలో ఎంట్రీనర్షిప్ అభివృద్ధి విభాగంను ఏర్పాటు చేయడంతో పాటుగా ఇందులో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇచ్చి వారిని భవిష్యత్తు ఎంట్రపెన్యూర్లుగా తీర్చి దిద్దడం జరుగుతుంది. ఇందులో భాగంగా డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ దీని వలన విద్యార్థులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూసే నిరుద్యోగులుగా కాకుండా ఉద్యోగ అవకాశాల ను కల్పించే ఎంట్రీప్రెనర్లుగా దేశ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్రను పోషిస్తారని అన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన డాక్టర్ నీలయ్యని ప్రిన్సిపాల్ డా. జి.రవీంద్రనాథ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. రమేష్,పరీక్షల నిర్వాహణ అధికారి డాక్టర్. పి.రామకృష్ణ అధ్యాపకులు డాక్టర్.ఎం. వి.సురేష్‌బాబు, డాక్టర్. వీర నాగేంద్ర, డాక్టర్ సుధాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

భూ సమస్యలపై వినతుల సేకరణ

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల పరిధిలోని తిమ్మసముద్రం పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో శనివారం గ్రామసభను మండల తహసీల్దార్ దైవాదినం ఆధ్వర్యంలో నిర్వహించి భూ సమస్యలపై రీ సర్వే వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సభలను ప్రతి ఒక్కరు చేసుకోవాలన్నారు. గతంలో జరిగిన భూ సర్వేలో ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్వేర్లు రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు రైతులు హాజరయ్యారు

అట్లూరులో రికార్డు స్థాయిలో సభ్యత్వం చేద్దాం

విశాలాంధ్ర- అట్లూరు : అట్లూరు మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సమిష్టి కృషితో చేద్దామని మండల పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ముత్తుకూరు గ్రామంలో టిడిపి నియోజవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి,నియోజవర్గ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరుసూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శివాలయం ఆవరణంలో పొన్నవోలు. సులోచన అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి పాలన లో అభివృద్ధి పథకాలు శరవేగంగా జరుగుతున్నాయని ఇందుకు అట్లూరు మండలఅభివృద్ధికి రితీష్ రెడ్డి ,సూర్యానారాయణ రెడ్డి ల కృషి అభినందనీయమన్నారు. మండలంలోని సీనియర్ నాయకులు, పార్టీ ప్రతినిధులు, బూత్ కమిటీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలన్నారు. నేడు వంద రూపాయలు సభ్యత్వం చేస్తే ఐదు లక్షల బీమా తోబాటు ఆ కుటుంబంలో విద్య, వైద్యం కోసం పార్టీ కట్టుబడి ఉందన్నారు. లక్ష సభ్యత్వం చేస్తే శాశ్వత సభ్యత్వం తో పాటు ఏడాదిలో రెండు మార్లు అధినాయకుడు చంద్రబాబు ను కలిసే అవకాశం ఉందన్నారు. దేశంలో ఏ పార్టీ కార్యకర్తలకు చేయని సహకారం మన పార్టీ చేస్తుందని ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో నిలిచేలా సభ్యత్వం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా నేత , తెలుగు యువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కుప్పయ్య, గురు ప్రసాద్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, నాగరాజు, శ్రీను, సురా గంగిరెడ్డి, పల్లెం ఎల్లారెడ్డి, డి శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నియమాలు పాటించండి - ప్రమాదాలు నివారించండి

విశాలాంధ్ర-రాయచోటి: వాహనదారులు రహదారి భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలు నివారించాలని రాయచోటి పట్టణం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.విశ్వనాథరెడ్డి కోరారు. పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రహదారి భద్రతపై శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.విశ్వనాథన్ రెడ్డి హాజరయ్యారు. రహదారి భద్రతలో నియమాలను పాటించడం వల్ల ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన తెలిపారు. రహదారిపై బాధ్యతతో వ్యవహరించడం మన ప్రాణాలను రక్షించడమే కాకుండా, ఇతరులను కూడా కాపాడగలమని ఆయన వివరించారు. సమావేశంలో పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శివశంకర్ రహదారి భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని చెప్పారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. సుధాకర్ ఎన్ఎస్ఎస్ లక్ష్యాలను వివరించి, సమాజ సేవలో రహదారి భద్రతకు ఉన్న ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో రహదారి భద్రతా నియమాలపై ప్రత్యేక ప్రదర్శనలు, పోస్టర్లు, మరియు వీడియోలు ప్రదర్శించబడ్డాయి. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని రహదారి భద్రతా నియమాలపై వివిధ ప్రశ్నలు అడిగి మరింత అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులు రహదారి నియమాలను పాటించేందుకు ప్రతిజ్ఞ చేసి, రహదారి భద్రతలో తాము బాధ్యత వహించేందుకు సిద్ధమని తెలియజేశారు.

షర్మిలమ్మా.. ఆశకు కూడా హద్దుండాలి :ఎస్వీ సతీష్‌రెడ్డి హితవు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : షర్మిలమ్మకు ఆశకు హద్దు ఉండాలనీ ఆనాడే వైయస్సార్ కూతురుకు ఆస్తులు పంచారనీఅయినా అన్న సంపాదనలో భాగస్వామ్యం కోరడం సరి కాదని. వైయస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌రెడ్డి హితవు చెప్పారు. శనివారం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. షర్మిల వ్యాపారాలు చేసుకోలేకపోతే జగన్ మోహన్ రెడ్డి బాధ్యుడవుతాడా అని ప్రశ్నించారు. సహృదయంతో జగన్ తన ఆస్తిలో వాటా ఇస్తున్నారుఅయినా హక్కుగా డిమాండ్ చేయడం సమంజసమేనా అన్నారు చంద్రబాబు తన తోబుట్టువులకు ఆస్తులేమైనా రాసిచ్చాడా అని ప్రశ్నించారుఎన్నికల హామీలు అమలు చేయని చంద్రబాబు, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ.. ఇలా షర్మిలను పావుగా వాడుకుని కుటుంబాల మధ్య చిచ్చు పెడుతున్నారని వైయస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఆక్షేపించారు. అదే చంద్రబాబు తన లక్షల కోట్ల ఆస్తిలో తన తోబుట్టువులకు ఏమన్నా ఇచ్చారా అని ప్రశ్నించారు.

ఉజ్వల భవిష్యత్తుకు నైతిక విలువలు ముఖ్యం

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత సమాజంలోని ప్రజలకు విద్యార్థులకు నైతిక విలువలు ఉంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మానవతా సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి, మానవత అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా అన్నారు. రాయచోటి పట్టణం కొత్తపేట రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్రమశిక్షణ పట్టుదల అంకిత భావంతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉత్తమమైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత కార్యదర్శి అంకం జయచంద్ర రెడ్డి, గౌరవ సలహాదారులు వెంకటరమణ, కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, డైరెక్టర్లు రామచంద్రారెడ్డి సుదర్శన్ రెడ్డి మాజీ అధ్యక్షులు గుడ్లూరు వెంకటేశు, బివి నాగయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారిగా సుబ్రమణ్యం శనివారం బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా కార్వేటినగరం డైట్ కళాశాలలో సీనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం పదోన్నతిపై అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శనివారం అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో గుణాత్మక విద్య సాధన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

సభ్యత్వ నమోదులో జిల్లాను మొదటి స్థానంలో నిలబెడతాం

టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

పార్టీ శాశ్విత సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే కడప జిల్లాను మొదటి స్థానంలో నిలబెడతామని కడప ఎమ్మెల్యే మాధవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని గాయత్రి టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26 నుంచి 75 రోజులు నిర్వహించ బడుతుందని తెలిపారు. రూ. 100 తో పార్టీలో సభ్యత్వం ఎవ్వరైనా తీసుకోవచ్చున్నారు. ఒక లక్ష చెల్లించి పార్టీలో శాశ్వత సభ్యత్వం పొందవచ్చని చెప్పారు. రూ. 100 చెల్లించి పార్టీలో సభ్యత్వం పొందితే, సాధారణ పార్టీ సభ్యత్వం తో పాటు రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించబడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిష్టానం పిలుపుమేరకు నిర్వహిస్తున్నారని చెప్పారు. గతంలో 100 చెల్లిస్తే, రెండు లక్షలు బీమా ఉండగా, ఇప్పుడు రూ.5 లక్షలకు అధిష్టానం నిర్ణయం తీసుకుందన్నారు. సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు.ప్రమాదాలకు గురైతే, ఐదు లక్షలు అందించి ఆదుకుంటుందన్నారు. ప్రతి ఒక్కరి చేత సభ్యత్వం చేయిం చి పార్టీలో భాగస్వామ్యం చేయాలన్నారు. అనంతరం ఎముకలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న రఘు హైమన్ (13) వైద్య ఖర్చులకు రూ.5 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్, పత్రాలను బాలుని కుటుంబ సభ్యులకి అందించారు.ఈసమావేశంలో హరి, జిలాని పాల్గొన్నారు.

భారీవర్షాలతో నష్టపోయిన చేనేతలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రంలో బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానుల కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ కోరారు. రాయచోటి పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 10 రోజుల నుంచి భారీ వర్షాల కారణంగా చేనేత కుటుంబాలు పనులు జరగక ఇక్కట్ల గురవుతున్నారని పేర్కొన్నారు. వర్షాల కారణంగా చేనేత కార్మికులు చేనేత రంగానికి సంబంధించిన ఉపాధి లేక నేతన్నలు తీవ్రంగా నష్టపోయారని వారికి ప్రభుత్వం నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందజేయాలని చేనేత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరికి నిత్యవసర సరుకులు, రూ.20 వేలు ఆర్థిక సాయం చేయాలని వీర భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి చైర్మెన్ బి.చిన్నా ఆంజనేయులు, చేనేత కార్మికులు బండారు శ్రీనివాసులు, రమేష్, భాష, కుమార్ యాదవ్, శంకర్, రత్నమ్మ, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి మున్సిపాలిటీకి రెండు అవార్డులు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణంలో వీధి విక్రయ దారులకు బ్యాంక్ రుణాలు ఇప్పించడంలో వారికి కనీస వసతులు కల్పించడంలో అభినందిస్తూ మున్సిపాలిటీకి నేషనల్, రాష్ట్ర అవార్డులు దక్కాయి. ఈ మేరకు మెప్మా మిషన్ డైరెక్టర్ రాయచోటి మున్సిపల్ కమిషనర్‌తకు ఆహ్వానం పంపారు. ఈనెల 29వ తేదీ విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కమిషనర్ ఈ అవార్డును అందుకోవడం జరుగుతుంది. ఈ అవార్డులు రావడానికి ప్రధాన కారణం మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మెప్మా సిబ్బంది కృషి అని కమిషనర్ వాసుబాబు తెలియజేశారు. రాయచోటి మున్సిపాలిటీకి రెండు అవార్డులు దక్కడం గర్వకారణమని కమిషనర్ అన్నారు.

పెద్ద దర్గా పీఠాధిపతిని ఆహ్వానించిన అమీర్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :దేశవ్యాప్తంగా ప్రసిద్దిగాంచిన అమీన్ పీర్ దర్గా ఉరుసు సందర్భంగా శనివారం పెద్ద దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుసేని నీ అమీర్ బాబు నివాసంలోకి సాదరంగా ఆహ్వానించారు. నివాసానికి విచ్చేసి వి ఎస్ అమీర్ బాబు నీ.పెద్ద దర్గా ఉరుసు మహోత్సవానికి రావాలని చెప్పి ఆహ్వానించారు. అనంతరం అమీర్ బాబు పీఠాధిపతిని భక్తిశ్రద్ధలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో , వి ఎస్ అమీర్ బాబు తనయుడు. ప్రముఖ డాక్టర్.వి ఎస్ . ఆదిల్ ,దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుశాఖ అందించే సేవలపై అవగాహన కల్పించేందుకే

"ఓపెన్ హౌస్" ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు

విశాలాంధ్ర-రాయచోటి: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాయచోటిలోని పోలీసు పరేడ్ మైదానంలో "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. పోలీసు బ్యాండ్ ఎస్పీకి స్వాగతం పలుకగా పోలీసు డాగ్లు, రాజా, జూలీ, మ్యాగీ, జాకీలు, ఎస్పీకి గౌరవవందనం అందించాయి. డాగ్ జూలీ ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించింది, అనంతరం జిల్లా ఎస్పీ 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ, ఇతర పోలీసు అధికారులు 'ఓపెన్ హౌస్ 'ను సందర్శించి, విద్యార్థులతో మమేకమై, విద్యార్థులతో అప్యాయంగా మాట్లాడారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో తీవ్రవాదులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల సంస్మరణార్థం ఈ రోజున "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలవరకూ "ఓపెన్ హౌస్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 'ఓపెన్ హౌస్'లో పోలీసుశాఖ కేసుల ఛేదనలో ఉపయోగించే సాంకేతికత, కమ్యూనికేషన్, బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్, వివిధ ఆయుధాలు, వినియోగం, వేలి ముద్రల సేకరణ, బాడీవార్న్ కెమెరాలు, ట్రాఫిక్ పోలీసులు వినియోగించే బ్రీత్ ఎనలైజర్, సిగ్నల్స్, స్పీడ్ గన్, ఇతర పరికరాలు,నేర పరిశోధనలోను, బాంబులను గుర్తించడంలో పోలీసు డాగ్స్ పని తీరు, బాంబ్ డిస్పోజల్ పరికరాలు గురించి విద్యార్థులకు వివరించి, విద్యార్థుల్లో పోలీసుశాఖ పట్ల ఆసక్తి కలిగించారు. రాబోవు రోజుల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా గట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం ఈనెల 28వ తేదీ సోమవారం జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో జరిగే రక్తదాన శిబిరంలో జిల్లా పోలీసులు, మహిళా పోలీసులు, స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి డిఎస్పీ ఎంఆర్ కృష్ణమోహన్, ఏఆర్ డిఎస్పీ బి. చిన్నకృష్ణ, ఎస్బీ సిఐ, టివి సత్యనారాయణ, శంకరయ్య, చలపతి, రాయచోటి పట్టణ సిఐ చంద్రశేఖర్, రూరల్ సిఐ వరప్రసాద్, ట్రాఫిక్ సిఐ విశ్వనాథ్‌రెడ్డి, అడ్మిన్ వి.జె.రామకృష్ణ, ఆర్ఐ ఎంటివో యం.పెద్దయ్య, పలువురు ఎస్ఐలు, పలువురు ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, రాజు స్కూల్, శ్రీ చైతన్య మొదటి బ్రాంచ్, శ్రీ చైతన్య, స్కూల్, ఎస్ఆర్ఆర్ జడ్పీ హైస్కూల్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత

విశాలాంధ్ర- మదనపల్లె : బీ.టెక్ చదువుతున్న ఓ నిరుపేద విద్యార్థినికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత నిచ్చింది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన రేష్మ అనే విద్యార్థిని పలమనేరు మదర్ థెరీస ఇంజనీరింగ్ కాలేజ్ లో బీటెక్ సీ.ఎస్.సీ మొదటి సంవత్సరం చదువుతూ ఫీజు చెల్లించలేని స్థితిలో ఉందని తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ వారు స్పందించారు. రేష్మ కు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా రూ.75 వేల చెక్కు, స్మార్ట్ ఫోను ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థిని గుర్తించిన స్ఫూర్తి ఫౌండేషన్ వారు ఫీజు కట్టడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ డైరెక్టర్ మరుపూరి హేమశేఖర్, అక్షరయజ్ఞం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వాతి, కో-ఆర్డినేటర్ చక్రపాణి, విద్యార్థి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లి రైతు బజార్‌లో లాటరీ పద్ధతిలో స్టాల్స్ కేటాయింపు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె రైతు బజార్ ను త్వరలో పునః ప్రారంభించనున్నట్లు జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖాధికారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతు బజారు నందు 30 స్టాల్స్ ఉండగా 22 స్టాల్స్ రైతులకు ఉచితంగా కేటాయిస్తారు. అద్దె ప్రాతిపదికన 8 స్టాల్స్ కు గానూ ఒక్కొక్క స్టాల్ కు రూ. 30 వేలు డిపాజిట్, నెలకు రూ.4 వేలు అద్దె చెల్లించేలా జిల్లా సంయుక్త కలెక్టర్ నిర్ణయించారు. స్టాల్స్ కావాల్సిన వారు 29వ తేది మంగళవారం లోపు జిల్లా సంయుక్త కలెక్టర్, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి వారి పేరు మీద రూ.30 వేలు డీడీ తీసి సంబంధిత అధికారులకు చెల్లించి మంగళవారం ఉదయం 11 గంటలకు రైతు బజార్‌లో నిర్వహించే లాటరీ పద్ధతి లో పాల్గొనవలసిందిగా కోరారు. లాటరీలో విజేతకు స్టాల్ ను కేటాయిస్తామని, రానివారికి డీడీని వెనక్కి ఇస్తారన్నారు. ఇతర వివరాలకు 91823 61536 నెంబర్‌ను సంప్రదించ వచ్చని తెలిపారు.

అధికారులు ఆక్రమణ తొలగించినా మళ్లీ ఆక్రమించారంటూ నిరసన

విశాలాంధ్ర- రామసముద్రం: రోడ్డు అక్రమనను అధికారులు తొల గించిన మరుసటి రోజు మళ్లీ ఆక్రమించారంటూ మండలంలోని మానే వారి పల్లి పంచాయతీ చిట్టెం వారి పల్లి గ్రామస్తులు శనివారం ఆక్రమణ స్థలంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిట్టెం వారి పల్లి గ్రామస్తులు మాట్లాడుతూ 2004 సంవత్సరంలో ఇందిరమ్మ కాలనీకి రోడ్లు ఏర్పాటు చేసి నారని తెలిపారు అయితే తమ గ్రామానికి చెందిన ఒక కుటుంబం రోడ్డును ఆక్రమించిందని దీనిపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ కు విజ్ఞప్తి చేశామని స్పందించిన వారు వెంటనే తహసిల్దార్ నిర్మలాదేవి ఎస్సై వెంకటసుబ్బయ్యలను ఆక్రమణ తొలగించాలని సూచించడంతో శుక్రవారం ఆక్రమణ తొలగించారని తెలిపారు. అయితే మరుసటి రోజు యధావిధిగా ఆక్రమించుకొని ఎడ్ల బండి అడ్డుపెట్టి పశువులు కట్టేసారని వాపోయారు. తిరిగి ఆక్రమణ కాకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అంజప్ప రెడ్డప్ప చిన్న రెడ్డప్ప బాలకృష్ణ మునిరత్నమ్మ బి రెడ్డప్ప శోభా శివమ్మ కమల రాజమ్మ రెడ్డమ్మ జోతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మందుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర- పీలేరు :గంజాయి మత్తులో ఇద్దరు యువకులు మరణించిన సంఘటన నేపథ్యంలో శనివారం పీలేరు పట్టణంలోని మందుల దుకాణాల్లో డ్రగ్ ఇన్స్పెక్టర్, పీలేరు పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మదనపల్లె డ్రగ్ ఇన్స్పెక్టర్ కేశవ రెడ్డి, పీలేరు అర్బన్ సీఐ యుగంధర్, ఎస్ఐ బాలకృష్ణ శనివారం పట్టణంలోని అన్ని మందుల దుకాణాల్లో అమ్మడవుతున్న కొన్ని మందుల వివరాలు సేకరించారు. ఆయా మందులు తీసుకున్న వారి వివరాలు విధిగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు మందుల దుకాణాలయజమానులను ఆదేశించారు. అనంతరం శనివారం సాయంత్రం పీలేరు పోలీసు స్టేషన్లో పట్టణంలోని అన్ని దుకాణాలయజమానులకు అవగాహన సమావేశం నిర్వహించారు.

వాలంటీర్లకు వర్క్ కేటాయించాలి..పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి

నవంబర్ 4న సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా :సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్ర వ్యాపితంగా ఉన్న గ్రామ/వార్డు వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్లకు వర్క్ కేటాయించకుండా, వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు ఆరోపించారు .శనివారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వాలంటీర్ల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా పి.ఎల్ నర్సింహులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల కావస్తున్నా నేటికీ వాలంటీర్లకు ఎలాంటి వర్క్ కేటాయించడం లేదని ఇప్పటికే వాలంటీర్లు ఆనేక మంది రాజీనామాలు చేశారని తక్షణమే వాలంటీర్లకు వర్క్ కేటాయించి, కూటమి ప్రభుత్వం హామీ మేరకు గౌరవ వేతనం 10వేలు చెల్లించాలి కోరారు.వాలంటీర్ల ఆందోళనకు సీపీఐ మద్దతు ఉంటుందని తెలిపారు . ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా 2,60,000 ఉంది ఉన్న వాలంటీర్లుకు కూటమి ప్రభుత్వం ఎవరిని తొలొగించభోమని మాట ఇచ్చారని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు.వాలంటీర్లు ఎవరూ రాజీనామాలు చేయొద్దని వాలంటీర్లకు డేట్ ఆఫ్ జాయినింగ్, డేట్ ఆఫ్ రిటైర్మెంట్ ఉన్నాయని, వాలంటీర్లను ప్రభుత్వానికి తొలగించడానికి హక్కు లేదని తెలిపారు.గతంలో బలవంతంగా రాజీనామా చేయించిన వాలంటీర్లను యదావిధిగా కొనసాగించాలి డిమాండ్ చేశారు. వాలంటీర్ల సమస్యలపై నవంబర్ 4వ తేదీన మదనపల్లి సబ్ - కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సలీం భాషా, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు మురళి, గ్రామ/వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ నాయకులు ఫయాజ్,వెంకటశివ,వెంకటాచలపతి, శ్రీనివాసులు, పవన్ కుమార్, వెంకటరెడ్డి, గౌతమి, సుధా రాణి, స్వాతి, జయలక్ష్మి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, మత్తు, మాదకద్రవ్యాల. విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర -గుర్రంకొండ :భారత ప్రభుత్వము క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర కడప శాఖ ఆదేశాల మేరకు రీడో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గుర్రంకొండ జూనియర్ కాలేజ్‌లో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏ ఎస్ ఐ ,కాలేజ్ ప్రిన్సిపాల్ నాయని అమరేంద్ర రీడో స్వచ్ఛంద సంస్థ ఐలా ఈశ్వరయ్య ,జూటురు విజయ్ కుమార్ పాల్గొన్నారు. మోసేస్ మాట్లాడుతూ యువత ఎక్కువగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారన్నారు. రిడో సేవా సంస్థ, ప్రధాన కార్య దర్శి ఐలా ఈశ్వరయ్య మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసైన విద్యార్థులు, యువత చదువును నిర్లక్ష్యం చేస్తూ తమ భవిష్యత్తును చీకట్లో నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు తమ జీవితంలో ఉన్న లక్ష్యాలను సాధించడంలో మత్తు పదార్థాలు పెద్ద అడ్డంకిగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కో ఆడినేటర్ వెంకటరమణ, అధ్యాపకులు ఎండి జమీర్ స్వచ్ఛంద సేవా ప్రతినిధులు మాల కొండయ్య విద్యార్థులు పాల్గొన్నారు..

స్వచ్ఛ పీలేరు కావాలన్నదే లక్ష్యం -సర్పంచ్ హబీబ్

విశాలాంధ్ర- పీలేరు : స్వచ్ఛ పీలేరు కావాలన్నదే లక్ష్యమని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా అన్నారు.శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఛాంబర్లో ఆయన వార్డు సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు స్వచ్ఛ పీలేరు కోసం పీలేరు పంచాయతీని నాలుగు భాగాలుగా విభజించామని తెలిపారు.పారిశుధ్య అధికారి ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగుకై తగిన చర్యలు తీసుకోవాలని సూచించామని తెలిపారు.దోమల నివారణకు తక్షణం ఫాగింగ్ చర్యలు చేపట్టలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలోవార్డుమెంబెర్స్,సాంబ శివ రెడ్డి, అభిద్,పరమేష్,విక్టరీ వెంకటరమణ రెడ్డి,కాదర్ ఏ సచిన్,పిక్క రమణ,కాలేషా,శానిటేషన్ ఇన్స్పెక్టర్, నౌషాద్,మేస్త్రిలు ప్రతాప్, భాస్కర్, రాము, సుహేల్,సచివాలయం సెక్రటరీస్ బావాజాన్, సంయుక్త, భారతి, జ్ఞానశేఖర్,శివాజీలు పాల్గొన్నారు.

వెలుగు సంస్థ లో వృద్ధునికి శ్రవణ యంత్రం వితరణ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ఏమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి వెలుగు సంస్థ ఆవరణంలో వృద్ధునికి శ్రవణ యంత్రంను పటనం లోని ఈశ్వరమ్మ కాలనీకి చెందిన జి . వెంకట సిద్దులు (75) వృద్ధునికి అందజేశారు. బెంగుళూరు నందు సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తున్న ఆల్ఫా వెలుగు సేవ భావంతో వెలుగు ప్రత్యేక పాఠశాల దివ్యాంగులకు, వెలుగు వృద్ధాశ్రమం వృద్దులకు అన్న వితరణ చేశారు.అలాగే వృద్దులకు చీరలను అందజేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆల్ఫాకి వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపి జ్ఞాపిక ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి, సోషల్ వర్కర్ గీత , వెలుగు సిబ్బంది, వృద్దులు, పిల్లలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో మదనపల్లెని అగ్రభాగం : ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో మదనపల్లె నియోజకవర్గాన్ని అగ్రపథంలో నిలుపుదామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నియోజకవర్గ పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియను అట్టహాసంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసమే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి అధిష్టానం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. రూ.100తో సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకి ఐదు లక్షల బీమా వర్తిస్తుందన్నారు. మొత్తం 9 మంది నాయకులు జీవితకాల సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది. వారిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్.జె.వెంకటేష్, పచ్చిపాల రామకృష్ణ ఆచారి, రామ్మూర్తి నాయుడు, ఎస్.ఏ.మస్తాన్,బొమ్మిశెట్టి పురుషోత్తం, ముసలికుంట నాగయ్య, శ్రీనివాసులు నాయుడు, విజయ్ కుమార్ గౌడ్, మోడెం సిద్ధప్ప, రామిశెట్టి నీలకంఠ, రామశెట్టి కృష్ణ, ఉప్పు రామచంద్ర, షంషీర్, నాగూర్ వలి, బాబా, రాటకొండ మధుబాబు, నవీన్ చౌదరి, చెంద్రాయుడు,నాదెళ్ల శివన్న, సంగం శ్రీనివాసులు, యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, జయరాం యాదవ్, పెంచుపాడు స్వామి, సర్పంచులు ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, బీదం గురునాథ్ యాదవ్, బెల్లె రెడ్డి ప్రసాద్, కత్తి లక్ష్మన్న, నాగార్జున బాబు, జెసిబి మధు, జేసిబి వేణు, జీవి నాయుడు, కంచర్ల మల్లికార్జున నాయుడు, ముంబై దుర్గ, మంజునాథ్, కేశవ, హొటల్ శంకర, పులి మహాలక్ష్మి, తలారి రాధమ్మ, శ్యామలమ్మ, హసీనా, రెడ్డి బూ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యమిత్రల సమస్యల పరిష్కారం కోరుతూ నిరసనల హోరు

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు డా ఎన్ టి ఆర్ వైద్యసేవ నెట్ వర్క్ ఆసుపత్రులలో వైద్యమిత్రలు, టీం లీడర్లు, ఆఫీసు అసోసియేట్లు, జిల్లా మేనేజర్లు మూకుమ్మడిగా నల్లరిబ్బన్లు ధరించి తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలను జోరు చేశారు.సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 29 న డా ఎన్ టి ఆర్ వైద్యసేవ ట్రస్ట్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేస్తామని తెలిపారు.ఈ వైద్య సేవ పథకంలో 17 ఏళ్లుగా పమిచేస్తున్న వైద్యమిత్రలు, టీం లీడర్లు, ఆఫీసు అసోసియేట్లు,జిల్లా మేనేజర్, ట్రస్టు ఉద్యోగులుకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పథక నిర్వహణ బాధ్యతలను ఇన్సూరెన్స్ లోకి అప్పచెప్పుచున్న తరుణంలో ప్రస్తుతం పనిచేస్తున్న వారందరినీ యధావిధిగా కొనసాగించాలన్నారు. ఉద్యోగ భద్రతను కల్పించాలని , వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో విద్యార్హతలకు సబంధించి నిర్వహించిన పరీక్షలపై గౌరవ హైకోర్టు నందు నడుస్తున్న వాజ్యంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్యాడర్ కల్పించాలన్నారు. ఈ లోగా సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 29 న డా ఎన్ టి ఆర్ వైద్యసేవ ట్రస్ట్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేయడం జరుగుతుందని పీలేరు వైద్యసేవ ఉద్యోగులు ముక్తకంఠంతో తెలిపారు.

అండగా మేముంటాం అధైర్యపడవద్దు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మీకు మేము అండగా ఉంటాం అధైర్యపడ వద్దు అని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ చౌడవరం సుగుణ కు అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ దామర్ల శిద్దయ్య,కో కన్వీనర్ డివి రమణ,7 వ వార్డు మెంబర్ సింగమాల వినోద్ కన్నా భరోసా ఇచ్చారు. అధికారపార్టీ నాయకుల వేదింపులకు గురై మానసిక వత్తిళ్లకు లోనై తీవ్ర అనారోగ్య పాలై కోడూరులోని విజయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ చౌడవరం సుగుణ ను మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అధ్వర్యంలో శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 5 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా బాగా పనిచేస్తున్న సుగుణ ను అధికార పార్టీ నాయకులు వేదింపులకు గురిచేసి తొలగించ డానికి కుట్రలు చేయడం దారుణం అన్నారు.పని చేస్తున్న వారి కడుపు కొట్టడం మంచి పద్దతి కాదన్నారు. ఎవ్వరైనా తప్పులు ఉంటే మందలించి మంచి పద్దతిలో నడుచుకోవాలని సూచించాలే తప్ప ఒక పేద దళితురాలిని వేదింపులకు గురిచేయడం తగదన్నారు.

ధరల నియంత్రణ సాధ్యమేనా ?

విశాలాంధ్ర- యర్రగుంట్ల : దీపావళి పర్వదినం సందర్భంగా ఈ ప్రాంతం లోని బాణా సంచా విక్రయ దారులు వినియోగదారులను దోచుకొనే స్థాయిలో అధిక ధరలకు టపాసులను అమ్మే అవకాశాలే అధికంగా కనిపిస్తు న్నాయి. గతంలో లాగే వ్యాపారులు ఈమారు కూడా నిబంధనలకు విరుద్ధంగా లాభాపేక్షతో ధనార్జనే ధ్యేయంగా అధిక ధరలను నిర్ణయించి అమ్మకాలు కొనసాగిస్తారని ఈ ప్రాంత ప్రజలు గుర్తుచేస్తున్నారు. ఎర్రగుంట్ల ప్రాంతంలో 19 మంది టపాసుల విక్రయాలకు అనుమతులు పొంది ఉన్నారు. ఇందులో 12 దుకాణాలు ఎర్రగుంట్లలో ఏర్పాటు కానున్నా యి. వ్యాపారులు ఆయా ప్రభుత్వ శాఖలకు కొంత మొత్తం ముట్టజెప్పినట్లు సదరు వ్యాపారులే కొందరు బహిరంగంగా చెబుతుండడం గమనార్హం. ఈ కారణంగానే తాము నిబంధనలను పాటించకపోయినా, అధిక ధరలకు అమ్ము కున్నా ప్రశ్నించే అవకాశం ఉండదని వారు వ్యాఖ్యాని స్తున్నట్లు సమాచారం. ఓ వైపు పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక ఉన్నతాధికారులు నిబంధనలను పాటించాలని, అధిక ధరలకు టపాసులను విక్రయించరాదని పదే పదే హెచ్చరికలు జారీ చేస్తున్న విషయం విదితమే. గత రెండు రోజుల క్రితం సాక్షాత్తు జమ్మలమడుగు ఆర్డీఓ సాయిశ్రీ ఇదే విషయాన్ని నొక్కి వొక్కాణించారు. అయినప్పటికీ క్షేత్రస్థాయి అధికారులు ఏ మేరకు నిబంధనలు అమలు చేస్తారో వేచిచూడాలి.

ఒంటిమిట్ట రాములోరిని దర్శించుకున్న డిపిఓ



విశాలాంధ్ర -ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా ఖ్యాతికరించిన ఒంటిమిట్ట రామాలయా న్ని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి శనివారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ చరిత్రను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఎంపీడీవో శాలువాతో సన్మానించారు. తీర్థప్రసాదాలు వితరణ గావించారు. ఒంటిమిట్ట ఎంపీడీవో సోమశేఖర్, ఈవోఆర్డి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, అర్చకులు వీణ రాఘవాచారి, శ్రావణ్ కుమార్, టిటిడి సిబ్బందిపాల్గొన్నారు.

వైవియు, ఆర్కిటెక్చర్ యూనివర్సిటీలలో జరిగిన...

అక్రమ నియామకాలపై విచారణ జరిపించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : వై.వి.యు, ఆర్కిటెక్చర్ యూనివర్సిటీలలో జరిగిన అక్రమ నియామకాలపై సిబిఐ తో విచారణ జరిపించి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు లు నమోదు చేయాలి అని శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బావ మరిది ఇసి సురేంద్ర నాథ్ రెడ్డిలు యోగి వేమన విశ్వవిద్యాలయం, వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలను తన గుప్పెట్లో పెట్టుకుని ఇష్టారాజ్యంగా అవినీతి అక్రమాలకు,అరాచకాలకు పాల్పడి, ఒక్కో ఉద్యోగానికి 3 లక్షల నుండి 7 లక్షల దాకా వసూలు చేశారు అని ఆరోపించారు.కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, అప్పటి ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణ రెడ్డి సిఫార్సు లేఖలు ఇచ్చారని ఆ లేఖలను అధికారికంగా జరిగే ప్రొసీడింగ్స్ లో చేర్చి మరీ అక్రమ నియామకాలు చేపట్టారు అని పేర్కొన్నారు.యోగి వేమనవవిద్యాలయంలో ప్రైవేట్ ఏజెన్సీకి ఇచ్చిన ఔట్సోర్సింగ్ నియామకాల బాధ్యత రద్దు చేసినప్పటికీ 2019 శక్తి ఏజెన్సీ ద్వారా 76 ఉద్యోగాలు రిజర్వేషన్ నిబంధనలు పాటించకుండా భర్తీ చేశారు జూనియర్ అసిస్టెంట్ పోస్టును బిసిబిఎ మహిళకు కేటాయించగా ఒసి మహిళ కు ఉద్యోగం ఇచ్చారు ప్రోగ్రామర్ ఉద్యోగాన్ని ఎస్టి మహిళకు కేటాయించగా పురుషుడికి ఉద్యోగం ఇచ్చారు. జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఓసి ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ కేటాయించగా వారికి ఉద్యోగం ఇవ్వలేదు.ఇలా ఒకటి రెండు కాదు మొత్తం 76 ఉద్యోగాలలో 26 ఉద్యోగాలలో రిజర్వేషన్ నిబంధనలు పాటించలేదు. పీస్ మిల్ పేరుతో 5 ఉద్యోగాలకు ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా రిజర్వేషన్ నిబంధనలను పాటించ కుండా అక్రమంగా భర్తీ చేశారు. ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా 70 000 రూపాయలు జీతం చెల్లిస్తూ కో ఆర్డినేటర్ ఉద్యోగం అక్రమంగా నియమించారు.కాంట్రాక్ట్ పద్ధతిలో 3 ఉద్యోగాలు భర్తీ చేశారు. మంజూరు కానీ ఉద్యోగాలకు వారి జీతాలు విశ్వవిద్యాలయ సొంత నిధులతో ప్రతి నెల రెండు కోట్ల యాభై లక్షలు చెల్లిస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమ నియామకాలు చేపట్టారు. రోజు వారీ వేతనం పేరుతో 53. కాంట్రాక్ట్ పద్ధతిలో సులబ్ 47 , సెక్యూరిటీ 13 ఉద్యోగాలు అక్రమంగా నియామకం చేపట్టారు. గతంలో విసి లు గా పనిచేసిన ఎమ్. రామకృష్ణారెడ్డి, ఎమ్ సూర్య కళావతి, సి. సుధాకర్ రిజిస్ట్రార్ లుగా పనిచేసిన జి.గులాం తారిఖ్, డి.విజయ రాఘవ ప్రసాద్, వై పి వెంకట సుబ్బయ్యలు అక్రమ నియామకాలు చేపట్టారు. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ఆప్కాస్ లో 78 ఉద్యోగాలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా నియమించారు. ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగాలు మంజూరు చేసినా వాటిని ఔట్సోర్సింగ్ గా మార్చి అక్రమంగా నియమించారు. రోజువారి వేతనం పేరుతో 47 ఉద్యోగాలు అక్రమంగా నియామకాలు చేపట్టారు. వారిని కూటమి ప్రభుత్వం ఆగస్టులో తొలగించారు. విశ్వవిద్యాలయాలలో అక్రమ నియామకాలు చేపట్టిన వారి పై విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆధారాలతో ఉన్నత విద్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, యు జి సి ఛైర్మన్ , ఉన్నత విద్య మండలి చైర్మన్, విజిలెన్స్ కమిషన్, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేశామని. విద్యాశాఖ మంత్రిని కలిసి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసి బాదుల్లా, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి గంగా సురేష్ పాల్గొన్నారు.

కెఎస్ఆర్ఎంలో ఘనంగా విజయోత్సవాలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: అఖిల భారత విద్యా ప్రమాణాల మండలి (యు జి సి ఎన్ఏఏసి వారు కడప లోని కె ఎస్ ఆర్ ఎం ఇంజినీరింగ్ ఎం గ్రేడ్ ఇచ్చారు. ఇది కళాశాల 3వ సైకిల్ అనగా 2024, అక్టోబర్ నుంచి 2029 అక్టోబర్ వరకు ఎం గ్రేడ్ అమలు లో ఉంటుంది. ఇది కళాశాల విద్యా ప్రమాణాలు, పరిశోధన, శిక్షణలో చూపిన అంకితభావానికి గుర్తింపుగా నిలిచింది. ఈ ఘనత విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాలలో శనివారం ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి మాట్లాడు తూ ఈ విజయానికి ముఖ్య కారకులు మా సంస్థ అధినేతలు డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి నిరంతర కృషి పర్యవేక్షణ ముఖ్య కారణమన్నారు. భాగస్వామ్యులైన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల విద్యా ప్రమాణాల అభివృద్ధి కోసం నిరంతర కృషి చేసిన ప్రతీ ఒక్కరూ ఈ ఘనతకు హక్కుదారులని పేర్కొన్నారు.

కళాశాల ఎండి డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఏఏసి ఎం గ్రేడ్ కళాశాలకు ఉన్నతమైన స్థానం కల్పించడంతో పాటు భవిష్యత్ తరగతుల కోసం అత్యుత్తమ విద్యా వనరులను అందిం చడానికి మరింత శక్తి ఇస్తుందని తెలిపారు. కళాశాల విద్యా ప్రమాణాలు, అధ్యాపకత, పరిశోధనలు, ఉద్యోగ అవకాశాల నాణ్యతను నిలుపుకోవడంలో ఈ ప్రమాణం తోడ్పాటు అందిస్తుందని చెప్పారు. కళాశాల కరస్పాండెంట్, ట్రెజరర్ కందుల రాజేశ్వరీ మాట్లాడుతూ ఈ విజయానికి కారణమైన వారందరిని అభినందించారు. కళాశాల నిర్వహించిన ఈ విజయోత్సవంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ ప్రసాద్, డీన్ లు, వివిధ విభాగాది పతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైవీయూ సీఈగా కెఎస్వీ కృష్ణారావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి(కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్)గా ఆచార్య కేఎస్వీ కృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు. ఛాంబర్ లో వైస్ ఛాన్సిలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘు నాథ రెడ్డిలు పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు. బోధన, బోధనేతర సిబ్బంది, వైవీయూ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్లు నూతన సీఈ ని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య కృష్ణారావు మాట్లాడుతూ అకడమిక్, రీసెర్చ్ , అడ్మిని స్ట్రేషన్ లో గత అనుభవాన్ని వినియోగించుకొని పరీక్షల విభాగాన్ని సమర్థవంతంగా నడుపుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఈని అభినందించిన వారిలో విశ్వవిద్యాల య డీన్లు, ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న ఆకేపాటి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత నెలలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా ఆపరేషన్ పూర్తి చేసుకున్న వారికి తిరుపతి అరవింద్ ఆసుపత్రి వారు కంటి పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి పాల్గొని వారి ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, నందలూరు మండల నాయకుడు గీతాల నరసింహ రెడ్డి, సిద్దవటం మండల నాయకుడు వల్లి ఛాన్ తదితరులు పాల్గొన్నారు.